పరీక్షలపై అవగాహన సదస్సు

అవగాహన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ములుగు రూరల్, మార్చి10 : ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో గ్రూప్ – 1,2,3 పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 13 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ కే మల్లేశం తెలిపారు. ఆదివారం ఆయన తన చాంబర్‌లో అధ్యాపకులతో కలిసి అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అభ్యర్థులకు అర్హతలు, పరిపాలనా స్వభావం, పదోన్నతి అవకాశాలు, ప్రిలిమినరీ, మెయిన్స్, పాఠ్య ప్రణాళిక, రెఫరెన్స్ పుస్తకాలు, ప్రిపరేషన్ మెళకువలపై విషయ నిపుణలతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న వారికి సిలబస్ కాపీ, స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 73964 93313, 9908161151, 9550965334 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యాకూబ్, మహేందర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బాబూరావు

వాజేడు, మార్చి 10 : ఆదివాసుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు ఆరోపించారు. ఆ సంఘం ప్రథమ సభ ఆదివారం మండపాక గ్రామశివారులోని గుడిసెవాసుల నివాస కేంద్రం వద్ద కుర్సం ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీల కోసం అటవీ సంపదను వారికి కట్టబెట్టేందుకు చట్టాలు చేస్తున్నారన్నారు. పోడు భూముదారులు, వాజేడులో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తునికాకు బోనస్ సొమ్ము తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. వారికి కులం సర్టిఫికెట్ ఇవ్వడంలో ప్రభుత్వాలు అడ్డంకులు సృష్టిస్తున్నాయన్నారు. వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా కుంటిసాకులు చూపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు దుగ్గి చిరంజీవి, గొంది రాజేశ్, వంకా రాములు, దామోదర్, ప్రవీణ్, శాంతకుమారి, తోలెం ముత్తయ్య పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

కృష్ణకాలనీ, మార్చి 10 : సింగరేణి దవాఖానలో అన్ని రకాల వైద్యులను నియమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ ప్రతిపాదనలతోనే నేడు భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి దవాఖానలో రూ. 3.50 కోట్లతో సిటీ స్కాన్ మిషన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి దవాఖానలో రేడియాలజిస్ట్, చిల్డ్రన్స్, గైనిక్, ఆర్థో, గుండె సంబంధిత వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులను నిమ్స్ దవాఖానకు పంపిస్తే సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికుల కోసం హైదరాబాద్‌లో కార్పొరేట్ స్థాయి ప్రత్యేక దవాఖానను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేశ్, నాయకులు జీ శ్రీనివాస్, పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వొద్దు

వెంకటాపురం (నూగూరు) మార్చి 10 : షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే అడ్డుకుంటామని ఆదివాసీ నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు హెచ్చరించారు. ఆదివారం ఒంటిమామిడి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, గోపి, గణేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- హామీలను నెరవేర్చుతాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, మార్చి 10 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. మండలంలోని భాగిర్ధిపేట, కొత్తపల్లి(బీ), కొడవటంచ, రూపిరెడ్డిపల్లె గ్రామాల్లో సీసీరోడ్లు, దమ్మన్నపేట, రేపాకపల్లె, మడ్తపల్లిలో చెరువుల మరమ్మతు, గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేటలో పంచాయతీ కార్యాలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఐబీ డీఈ గిరిబాబు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు కిష్టయ్య, భిక్షపతి, రవి, ఉమేశ్ గౌడ్, రాజేశ్వర్ రావు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు దాకా నీళ్లందిస్తాం..

గణపురం : మండల కేంద్రంలోని గణప సముద్రం విస్తీర్ణం ఆయకట్టు పరిధి చివరి ఎకరాకు నీళ్లందిస్తామని ఎమ్మెల్యే సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గణప సముద్రం చెరువు, సీతారాంపురం చిర్ర చెరువు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే రజితా రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కో ఆప్షన్ మెంబర్ చోటేమియా, పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేందర్, మత్స్య శాఖ చైర్మన్ రమేశ్, నాయకులు నారాయణ, రాజయ్య, రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చేలా కృషి

కృష్ణకాలనీ : ముదిరాజ్ కులస్తులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే సత్యనారాయణరావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపులో ముదిరాజ్ కులస్తులు కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాజ కొత్తగట్టు శ్రీనివాస్, రేగుల మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, వివిధ మండలాల ముదిరాజ్‌లు రాము, ప్రదీప్, సమ్మయ్య, రమేశ్, సురేశ్, కిరణ్, గట్టయ్య, ప్రభాకర్, రాజు, విజేందర్, బాపురావు, శారద, పుష్పలత, కాంగ్రెస్ మహిళా నాయకులు గుమ్మడి శ్రీదేవి, మాలతి, పద్మావతి, శ్రీలత, నవ్య, రాజమణి, స్వప్న పాల్గొన్నారు.

దుమ్ముతో మిర్చి తోటలకు దెబ్బ

- రోడ్డు విస్తరణలో నిర్లక్ష్యం
- నష్టపోతున్న రైతులు


బీటీ వేయకుండా ఉన్న కంకర రోడ్డు, పక్కనే ఉన్న మిర్చి తోట

ఏటూరునాగారం, మార్చి 10 : రోడ్డు విస్తరణ పనుల్లో చేస్తున్న నిర్లక్ష్యం మిర్చి రైతుల పాలిట శాపంగా మారింది. ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం, రాంనగర్, కమలాపురం వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు పీఎంజీఎస్‌వై కింద ప్రభుత్వం రూ. 6.76 కోట్లను 2020–21లో మంజూరు చేసింది. గతంలో 3.75 మీటర్ల వెడల్పు ఉన్న రోడ్డును 5.5 మీటర్లకు పెంచేందుకు సంబంధిత కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టాడు. రోడ్డు విస్తరణలో భాగంగా వెట్ మిక్స్ వేసి బీటీ వేయాల్సి ఉంది. ఇందులో పలు చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా ఈ పనులు పూర్తి చేశారు. వెట్ మిక్స్ పనులు చేపట్టి బీటీ వేయకుండా వదిలేశారు. ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం వరకు ఇరువైపులా మిర్చి తోటలు వేశారు. ఒక్కో రైతు ఎకరానికి రూ. 1.50లక్షల వరకు వెచ్చించి సాగు చేస్తున్నారు. గత ఆరు నెలలుగా రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. వాహనాల రాకపోకలతో దుమ్ము లేసి మిర్చి తోటలపై పడుతోంది. దీంతో కాత, పూత లేకుండా పోయిందని, మొక్కల ఎదుగుదల లేక దిగుబడి తగ్గినట్లు రైతులు వాపోయారు. నిత్యం తోటల్లో ఉండే తాము ఈ దుమ్ము పీల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కాంట్రాక్టర్ రోజు రోడ్డుపై నీళ్లు చల్లించినా దుమ్ము లేవకుండా ఉండేదని రైతులు పేర్కొంటున్నారు. అయితే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వల్లనే పనులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఏఈఈ అశ్విన్ స్పందిస్తూ కాంట్రాక్టర్‌కు బీటీ వేయాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు.

సావిత్రీబాయి ఫూలేకు ఘన నివాళి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సాయిలు

కృష్ణకాలనీ, మార్చి 10: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళుర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే భారతదేశ మొదటి పంతులమ్మగా అవతరమెత్తి బడుగు, బలహీన వర్గాల మహిళలను చేరదీసి, అగ్రవర్ణాల నుంచి అనేక దాడులను ఎదుర్కొని మహిళలకు విద్యను బోధించిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజయ్య, లక్ష్మి, ఉషారాణి, రజిని, స్వాతి, స్రవంతి, రమేశ్, శేఖర్, రవి కుమార్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే

చిట్యాల : భారతీయ సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం సునీల్ కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రీబాయి పూలే 127వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కిరణ్, తిరుపతి రాజమౌళి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా మోడెం సారంగపాణి

గోవిందరావుపేట, మార్చి10 : ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా చల్వాయి గ్రామానికి చెందిన మోడెం సారంగపాణి ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు ఆకుల యుగేంధర్, నెక్కొంటి సునీల్‌ల ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అంకం వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సామ బుచ్చిరెడ్డి, సహాయ కార్యదర్శిగా పగడాల వాసు, కోశాధికారిగా బత్తిని వెంకట్‌ను ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సారంగపాణి అన్నారు. కార్యక్రమంలో విలేకరులు తుక్కాని ఎల్లారెడ్డి, నర్ర రఘువీర్, గుండెబోయిన అనిల్‌కుమార్, వేముల సతీశ్, జన్నారపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అపరిచితుల సమాచారం ఇవ్వాలి

వాజేడు, మార్చి10 : అపరిచితులు గ్రామాల్లోకి వస్తే సమాచారం ఇవ్వాలని ఎస్సై చావళ్ల వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని మొరుమురు జీపీ బిజినేపల్లి గ్రామస్తులతో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అలాగే అరుణాచలపురం గ్రామం వద్ద ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా సోదా చేశారు. అనుమానితుల వివరాలు సేకరించారు.

గోపాలకృష్ణ యాదవ సంఘం ఎన్నిక

ములుగు రూరల్, మార్చి10 : ములుగులోని గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివారం గోపాలకృష్ణ ములుగు యాదవ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాసం రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సల్పాల శ్రీనివాస్, కోశాధికారిగా కొనుపుల సంపత్, ఉపాధ్యక్షులుగా గాదం కుమార్, నూనేటి శ్యామ్, సహాయ కార్యదర్శిగా యాసం రాజ్‌కుమార్, గౌరవ సభ్యులుగా బైకాని మోహన్, జక్కుల రాజు, జెగ్గాని రఘువీర్, బైకాని మధు, బొల్ల రవి, కావటి భాస్కర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యాసం విక్రమ్‌రాజ్, వినయ్‌రాజ్, హరీశ్, తోకల ఐలయ్య, రఘు, రాజు, భిక్షపతి, శంకరయ్య, శ్రీహరి, ఆదిత్య, శశిధర్, సంతోష్, జశ్వంత్, సురేశ్, దేవేందర్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

విస్తరిస్తున్న జ్వరాలు

- ఇబ్బంది పడుతున్న సుందరయ్యకాలనీ, ఇప్పగూడెం వాసులు

సుందరయ్యకాలనీ డ్రైనేజీలో పేరుకపోయిన చెత్త

వాజేడు, మార్చి 10 : గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలోని ఇప్పగూడెం, సుందరయ్యకాలనీ గ్రామాల్లో పదుల సంఖ్యలో గ్రామస్తులు జ్వరాలు, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు ఆ గ్రామస్తులు తమ ఇబ్బందులను తెలిపారు. కొంత మంది గ్రామస్తులు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి వైద్య చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎలాంటి వ్యాధి నిర్ధారణ కాకపోవడంతో వైద్యాధికారులు వైరల్ ఫీవర్‌కు సంబంధించిన చికిత్స అందిస్తున్నారు. సుందరయ్యకాలనీలోని మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారు. వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పూర్తిస్థాయిలో తమకు వైద్య చికిత్స అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామంలో చాలామంది అనారోగ్యంతో ఉన్నారు..

మా గ్రామంలో చాలామంది జ్వరాలు, ఒంటి నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. నాకు జ్వరం వచ్చి తగ్గినా నొప్పులు మాత్రం తగ్గలేదు. బాగా ఇబ్బంది పడుతున్న.

– ముత్తెబోయిన శేషగిరిరావు, సుందరయ్యకాలనీ

జ్వరం, నొప్పులతో బాధపడుతున్న..

జ్వరం, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్న. వైద్య చికిత్స పొందుతున్నా తగ్గడం లేదు. వైద్య పరీక్షలు చేస్తున్నారు. వైరల్ జ్వరం వచ్చిందన్నారు. పని చేసుకొని బతికేటోళ్లం. ఇంటికాడ ఉంటే ఎట్ల ?

– కారం శాంత, గుమ్మడిదొడ్డి గ్రామస్తురాలు

మందులు వాడుతున్నా జ్వరం తగ్గడం లేదు..

మూడు రోజులుగా జ్వరం, నొప్పులతో పరేషాన్ అవుతున్న. మందులు వేసుకుంటున్నా తగ్గడం లేదు. డాక్టర్లు వైరల్ జ్వరం అంటున్నారు. ఇంకా తగ్గకపోవడంతో భయంగా ఉంది.

– పర్శిక సుజాత, ఇప్పగూడెం గ్రామస్తురాలు

భక్తులను ఆశీర్వదిస్తున్న పూజారి

మల్లూరు దేవస్థానంలో భక్తుల పూజలు

మంగపేట, మార్చి10 : మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. గుట్టపైకి దైవ దర్శనానికి వచ్చిన భక్తులు ముందుగా చింతామణి జలపాతాన్ని సందర్శించారు. అనంతరం గర్భగుడి వద్దకు చేరుకొని స్వామిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అర్చకులు ఆశీర్వచనాలు చేశారు. పూజలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలకు తరలివెళ్లిన పూజారులు

తాడ్వాయి, మార్చి10 : సమ్మక్క–సారలమ్మ పూజారులు ఆదివారం వన భోజనాలకు వెళ్లారు. అమ్మవార్ల జాతర అనంతరం వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీ. ఆదివారం పూజారుల కుటుంబాలు ఇండ్లను శుద్ధి చేసుకొని డోలి వాయిద్యాల నడుమ సమ్మక్క దేవత పూజా మందిరానికి తరలివెళ్లారు. దేవతకు నైవేద్యాలు సమర్పించారు. అలాగే బొడ్రాయి, పోచమ్మ దేవాలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు. కోళ్లు, యాటపోతులను సమర్పించారు. అనంతరం మేడారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో వనభోజనాలకు వెళ్లారు. గ్రామంలోకి ఎలాంటి దుష్ట శక్తులు రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రకృతి దేవతలను పూజించారు.

మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి సీతక్క

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

ములుగు రూరల్, మార్చి10 : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ములుగులో ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను మంత్రి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమానత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు.

గోదావరి నీటి విడుదల

దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని కొడిశలకుంట, గుర్తూరు తండా, రామచంద్రాపురం, ముద్దునూరుతండా, శ్రీనగర్, దేవానగర్, మల్లంపల్లి గ్రామాలకు ఆదివారం మంత్రి సీతక్క సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు రెండు పంటలకు సాగు నీరందించేందుకు గోదావరి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఆమె వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

నేడు కాటారంలో జాబ్‌మేళా

కాటారం, మార్చి 10 : నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కోసం రాష్ట్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో ఉదయం 10 నుంచి జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 65 కంపెనీలకు పైగా పాల్గొని 5 వేల మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు పాల్గొంటారన్నారు. 18 నుంచి 35 ఏండ్ల యువతీయువకులు వినియోగించుకోవాలన్నారు.

ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలి

మహదేవపూర్, మార్చి 10 : ఈ నెల 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యమ కారుల సభను విజయవంతం చేయాలని మండల ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కే దేవేందర్, రాష్ట్ర నాయకుడు ఆయూబుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ఆటాపాట

మహదేవపూర్,మార్చి 10 : మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు చదువులో రాణించాలని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ సుధాకర్, ఎస్సై ప్రసాద్, హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తాటిచెట్టు మీదపడి ఒకరికి గాయాలు

వెంకటాపురం (నూగురు) మార్చి 10 : మండలంలో తాటి చెట్టు మీదపడి ఒకరు గాయపడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కమ్మరిగూడెం గ్రామానికి చెందిన సర్వేశ్వరరావు తన వ్యవసాయ భూమిలో ఉన్న తాటి చెట్టును జేసీబీతో తొలగిస్తుండగా చెట్టు కొమ్మలు అతడిపై పడి గాయపడ్డాడు. స్థానికులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ములుగు ఏరియా దవాఖానకు తరలించారు.

రామప్పలో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

ఆలయంలో నంది విగ్రహం వద్ద భక్తుల సందడి

వెంకటాపూర్, మార్చి 10 : మండలంలోని రామప్ప దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఆలయ ప్రాంగణంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూజారులు, భక్తులు అగ్నిగుండంలో నడిచారు. పదివేల మంది భక్తులు హాజరయ్యారు. అగ్నిగుండాల వద్ద ఫైర్ ఇంజన్లను ఫైర్ ఆఫీసర్ రహీం, ఫైర్‌మెన్ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ రంజిత్ కుమార్, ఎస్సై చల్ల రాజు బందోబస్తు నిర్వహించారు. ఉత్సవాల్లో ఆలయ ఈవో శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సందడి

ఉత్సవాల చివరి రోజు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పూజారులు ప్రసాదం అందజేశారు.

ప్రగళ్లపల్లిలో..

వాజేడు : శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామంలో